www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 29, ఆగస్టు 2024 పేజీలు : 4


సాంకేతిక అభివృద్ధితో మానవ సమాజం ఎంతో అభివృద్ధి సాధించింది. కమ్యూనికేషన్ రంగం విపరీతంగా ముందుకెళ్లింది. వారాల తరబడి, వేచి చూసే మతలబు' క్షణాల్లో ప్రపంచం పాకి పోతుంది. కమ్యూనికేషన్ రంగం సాధించిన ఈ ప్రగతితో ప్రపంచమే ఓ చిన్న కు గ్రామంగా మారిపోగా, పరిశ్రమలు,ఇతర రంగాలు గణనీయంగా పెరిగి పోగా, యువత లో దాగి ఉన్న ప్రతిభ కు అవకాశం దొరికింది. ఎంతో కొత్త కొత్త సమాచార వేదికలు వెలిశాయి, మహిళలు సైతం పోటీ పడి అవకాశాలు పొందుతున్నారు. ఏం కావాలన్నా క్షణాల్లో సమాచారం అందుబాటులోకి వచ్చింది.ఇలా కొత్త కొత్త ఆవిష్కరణ లకు వేదికగా లక్షాలది మంధి ప్రయోజనం పొందుతుండగా, నాణనికి మరో వైపు అన్నట్లుగా ఈ సాంకేతిక ఎదుగుదల కొందరికి శాపంగా మారి జీవితాలను బలి తీసుకుంటుంది. యువత లోని అత్యాశ ను క్యాష్ చేసుకునే కూడ వేధికలు వెలిశాయి. రక రకాల పద్ధతులతో యువత ను ఆకర్షించి వారి నుంచి డబ్బులు గుంజే పద్దతిని పకడ్బందీగా నడిపిస్తున్నారు. ఆన్లైన్ గేమ్ అంటూ,లాటరీ ,అంటూ, అందమైన అమ్మాయిల తో చాటింగ్,ఆన్లైన్ డేటింగ్, ఇలా ఎన్నో రకాల వేదికలు వెలిశాయి, వీరి ఉద్దేశ్యం ఒక్కటే ఇంట్రెస్ట్ చూపే యువతను ఈ ఊబిలోకి లాగి, వీలయినంత ఎక్కువ డబ్బులు గుంజాలనేది వీరి టార్గెట్. ఇదొక మోసపూరిత ధందా' ఎన్నో కేసులు, చివరకు సైబర్ చట్టం, వీధి విధానాలు,అవగాహన కార్య క్రమాలు, ఎన్ని చేసినా మోసపోయే వారి సంఖ్య పెరుగుతుందే కానీ తగ్గే సూచనలు తక్కువ గానే ఉన్నాయి.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్
(మహమ్మద్ యూసుఫ్ అలీ )

- ఆకర్షిస్తున్న డేటింగ్ యాప్‌లు
- బ్లాక్ మెయిలింగ్ తో ముగుస్తున్న జీవితాలు
- వ్యాపారస్తులు,ఉద్యోగస్తులను కూడ చుట్టేసిన వైనం
- ఆందోళనలో కుటుంబాలు

2లో..

# ఆన్‌లైన్ వలలో యువత



అక్రమ మొరం సరఫరాతో

# గుంతల మాయంగా గుట్టలు



**మద్నూర్ / (అక్షరం న్యూస్ – కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో అక్రమ మొరం కు అడ్డుకట్ట లేక సంబంధిత అధికారుల యొక్క పట్టింపులు లేక అక్రమ మార్కులకు మొరం సరఫరా మూడు పువ్వులు ఆరు కాయలుగా లాభన్ని ఇవ్వడం జరుగుతుంది. మెనూర్ గ్రామంలో నేషనల్ హైవే పక్కకు ఉన్నటువంటి ఆదర్శ మోడల్ పాఠశాల చుట్టూ ముట్టు ఉన్న గుట్టుల నుండి మొరం అక్రమంగా సరఫరా కావడం తో ఎటు చుసిన పెద్ద పెద్ద గుంతలు గా ఏర్పడి ప్రమాద స్థలాలు గా ఏర్పడటం జరుగుతుంది. మండల రెవిన్యూ అధికారుల యొక్క పర్మిషన్ లేకుండా అక్రమంగా

మిగతా2 లో..

## పక్కాగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

- ప్రత్యేక ఓటరు జాబితా సవరణ నిర్వహించాలి
- అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

కరీంనగర్, తిమ్మాపూర్ (అక్షరం న్యూస్): ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పక్కాగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఓటర్ల జాబితా సవరణ హౌస్ టు హౌస్ సర్వే పై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో బిఎల్ఓ లు తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. విజయ్ కుమార్, ఎంపీడీవో టీ. విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ వలలో యువత



(మొదటి పేజీ తరువాయి)

క్రికెట్ సమయం లో ఆన్లైన్ క్రికెట్, ఫుట్బాల్ వేళ ఆన్లైన్ ఫుట్బాల్, లాటరీలు, ఇలా ఎన్నో ఆశలు,అవకాశాలు ఇస్తున్నట్లు గా పక్క గా ఈ మోస ప్రక్రియ సజావుగా ఇంకా సాగుతూనే ఉంది. గ్రామాల్లో నిరుద్యోగ యువత వీరి పట్ల ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. తక్కువ సమయంలోనే లక్షల ఆ రూపాయలు సంపాదించా లనే దురాశ యువతను పక్కాదారి పట్టిస్తోంది. యువత తో పాటు మధ్య వయస్కులు కూడ ఆన్లైన్ జూదాల వైపు మొగ్గు చూపుతు న్నారు. ఈ ఆటల్లో లక్షలు కోల్పోతున్నారు. డబ్బులు పోగొట్టుకున్న వారు తల్లిదండ్రులకు చెప్ప లేక, అప్పులు తీర్చలేక, ఆర్థికంగా,మానసికంగా కృంగిపోతున్నారు. మరో దారి లేకపోవడంతో కొంత మంది ఆత్మహత్య చేసుకునే స్థాయికి వెళ్తున్నారు.మరి కొందరు దొంగతనాలకు పాల్పడుతున్నారు, ఈ మధ్య కాలం లో అరెస్టైన దొంగలను ఆరా తీస్తే, ఆన్లైన్ ఆటలతో అప్పుల పాలై బాకీ లు తీర్చడం కోసం, ఆన్లైన్ గేమ్ ల కోసం డబ్బుల కోసం కోసం,ఇలా నేర దారి లో ప్రయాణం మొదలు పెడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా అమ్మాయిల పేరు తో వచ్చే ఫోన్, ఆ తర్వాత సాగే సంభాషణ,అది కాస్త ముందుకు పోయి వీడియ రికార్డింగ్ ఆ తర్వాత డబ్బులు కావాలని అవతలి వాళ్ళు చేసే బ్లాక్ మెయిలింగ్ కు భయపడి జీవితాన్ని అంతం చేసుకునే వారెందరో ఉన్నారు. ఈ ఆన్లైన్ ఆటలకు బానిసవు తున్న వారిలో చిన్నవయసున్న అబ్బాయిలు, అమ్మాయిల తో పాటు ఉద్యోగస్తులు,వ్యాపారస్తులు,కూడ ఉండడం గమనార్హం.కుటుంబ పెద్ద కూడ ఇలా మోసాలకు గురి కావడం కుటుంభల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ తతంగానికి కేవలం అబ్బాయిలే కాధు,అమ్మాయిలు కూడ టార్గెట్ అవుతున్నారు. డబ్బు సంపాదించే సులువైన మార్గం అంటూ మెసేజ్ లు రావడం తో ఆకర్షితులై గేమ్ లు ఆడటం.ఆ తర్వాత అన్నీ పోగొట్టుకుని జీవితాలను ముగించుకోవడం రోజు ఏదో ఓ చోట జరుగుతుంది. యువతి యువకుల విషయం లో తల్లి తండ్రులకు ఓ కన్నేసి ఉంచాలని చెప్పగలం ,కానీ ఉద్యోగస్తులు,వ్యాపారస్తులు,వీరిని ఎలా కంట్రోల్ చేయగలం. సాంకేతిక అభివృద్ధి ఈ రకంగా కొందరి ప్రాణాలకు ముప్పు గా మారడం విచారకరం. వ్యక్తి స్వతహాగా సంస్కార వంతుడిగా ఎదగాలి, ఎవరో , ఏదో ఆశలు చూపితే అత్యాశకు పోయి అందులో ఇరుక్కోవడం మూర?త్వం, డబ్బు సంపాదన ధ్యేయంగా వ్యాపారాలు నడుస్తుంటాయి.అది ఆన్లైన్ అయినా ఆఫ్ లైన్ అయినా. ఆన్లైన్ లో వచ్చే ఆఫర్ లు ఎక్కువ వరకు మోస పూరితమైనవే అనేది ముందుగా అర్థం చేసుకోవాలి.

పైగా ఎవరు ఎందుకు డబ్బులు ఉచితంగా ఇస్తారో తనను తాను ప్రశ్నించు కోవాలి, ఎన్ని చట్టాలు చేసినా,ఎంత అవగాహన కల్పించినా సమాజం స్వతహాగా, మంచి చెడును నిర్ధారీత చేసుకోలేనంత వరకు ఎవరూ ఏమీ చేయలేరు.డబ్బులు లేక పోయినా, ఓ పూట తిండి లేక పోయినా ఓర్చుకుంటారే గాని ఇంటర్నెట్ లేకుండా,టచ్ ఫోన్ లేకుండా ఉండటం కష్టంగా సమాజ యువత ప్రయాణం సాగుతుంది. అత్యాశ ను వదులుకుని ప్రాక్టికల్ గా ఆలోచించి ఈ ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా ప్రతి వ్యక్తి జాగ్రత్తలు తీసుకోవడం తప్ప మరేం చేయలేని స్థానానికి ఆధునిక సాంకేతిక పెరిగిపోయింది. విరుగుడు గా మనల్ని మనం సంస్కరించు కోవడం,మన తోటి వారికి అవగాహన కల్పించడం ఒక్కటే మార్గం.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/ తల్లాడ**

**ఆగస్టు 28 (అక్షరంన్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత కు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయంపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం న్యాయ వ్యవస్థ పై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచిందని ఆయన వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టులో లాయర్లు రాజకీయ పార్టీల తరపున కాదు, న్యాయసూత్రాల ఆధారంగా వాదిస్తారన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మీద లేనిపోని ఆరోపణలు చేసి, రాజకీయంగా లబ్ది పొందాలని కొందరు ప్రయత్నించినా, సుప్రీం కోర్టు తీసుకున్న

ఈ నిర్ణయం సత్యం ఎల్లప్పుడూ గెలుస్తుందని సాక్షాత్కరింపజేసిందని అన్నారు. కొంత ఆలస్యం అయినప్పటికీ, కవిత కు బెయిల్ మంజూరు కావడం సంతోషకరమని, ఆమె తెలంగాణ ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకురాలని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్సీ కవిత గారు సంస్కృతి పరంగా కీలక పాత్ర పోషించారని, బతుకమ్మ పండుగను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో ఆమె కృషి చేసారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# అక్రమ మొరం సరఫరాతో గుంతల మాయుంగా గుట్టలు

(మొదటి పేజీ తరువాయి)

మొరం తరలించి డబ్బులు కూడా గట్టుకోవడం జరుగుతుంది. ఇంటి నిర్మాణ కొరకు గ్రామానికి ఇతర ఏదైనా పనుల కోసం మొరం అవసరం ఉంటే తహసీల్ కార్యాలయం కానీ సంబంధిత గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకోవెల్లి మొరం పర్మిషన్ తీస్కొని మొరం సరఫరా చేయాలి . అక్రమ మార్కులు మొరం కు పర్మిషన్ తీస్కోకుండా వారికి ఇష్టం వచ్చినట్టు గుట్టలలో ఎక్కడ పడితేయ్ అక్కడ జేసీబి ద్వారా లోతైనా గోంతలు చేసి మొరం సర్ఫరా చేసుకొని లాభాలను అర్జించడం జరుగుతుంది. రాష్ట్ర రెవిన్యూ ఖజానాకు తూట్లు పొడిచి ప్రభుత్వానికి ఆదాయం కలుగ కుండా సంబంధిత అధికారులకు తెలుపకుండా నేరుగా మొరం తవ్వుకొని తీసుకోవెళ్తున్న దృశ్యాలు స్పష్టంగా ఏర్పడటం జరుగుతుంది. మోడల్ పాఠశాల వెనుక బ్రాహస్పత్తి ఉద్యాన వనం పక్కకు ఉన్నటువంటి కుంటాలలో ప్రతి



రోజు అక్రమంగా మొరం తవ్వడం మూలంగా పెద్ద పెద్ద లొందాలు, గుంతలుగా ఏర్పడి ప్రజలకు, పశువు కాపారులకు, పశువులకు ప్రమాదల స్థలాలు గా ఏర్పడటం విశేషం. గతంలోనే అక్రమ మొరం కుంట నుండి తరలించడం తో పెద్ద పెద్ద గుంతలు గా ఏర్పడటం జరిగింది. ఇప్పుడు అదే కుంట నుండి అక్రమ మొరం రైస్ మిల్లు కు వేయడం తో గుంతలు పెద్దగా ఏర్పడి ప్రమాద మలుపుగా ఏర్పడటం జరుగుతుంది. సంబంధిత అధికారులు మెనూర్ గ్రామంలో అక్రమ మొరం సరఫరాకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ అదయానికి గండిపడకుండా, గుట్టలలో పెద్ద పెద్ద లోతైనా గుంతలు ఏర్పడకుండా నిరోదించాలని మండల వాసులు కోర్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుంటలు కబ్జా కాకుండా ప్రణాళికలు రూపొంచి అడ్డుకట్ట వేస్తున్న సందర్భం లో ఇక్కడ గ్రామాలలో కుంటాల నుండి అక్రమ మొరం సరఫరా అవుతున్న సంబంధిత అధికారులు పట్టింపులు లేక అక్రమ మొరం సర్ఫరా దారులు కొండలను పూర్తి స్థాయిగా ఖాళీ చేస్తున్న పట్టింపు నాతుడు లెకతో అక్రమ దారులకు అదుపు లేకుండా ఉన్నది. అక్రమ మొరం ను తక్షణమే అడ్డుకట్ట వేసి ప్రకృతి వైఫల్యాలను పెంపొదించాలని మండల వాసులు కోర్తున్నారు.

### జోరుగా ఆర్యవైశ్య ఎన్నికల ప్రకారం..

## ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థి మిట్టపల్లి కిరణ్ కుమార్..

**ఖమ్మం/ వైరా ఆగస్టు 28 (అక్షరంన్యూస్):**



సెప్టెంబర్ 1 తారీఖున జరగనున్న ఆర్యవైశ్య ఎన్నికల నేపథ్యంలో ఆర్యవైశ్య సంఘం వైరా అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థి యువకుడు ఉత్సాహంతుడు నిత్యం అందరి మధ్య కలిసిమెలిసి తిరుగుతూ ఉండే మిట్టపల్లి కిరణ్ కుమార్ బుధవారం వైరాలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు పెద్దలు ఇంటి వద్దకు వెళ్లిన కిరణ్ కుమార్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఒకటో తారీకున జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ నమూనా లో 1 లో ఉన్న మిట్టపల్లి కిరణ్ కుమార్ అనే పేరుకు ఎదురుగా ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం ఆర్యవైశ్య పెద్దలు సహకారం వారి సూచనలు అందరి ఆలోచనలతో అనుగుణంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల ప్రసాదు, వజినేపల్లి చక్రవర్తి, వజినేపల్లి రవి, కొల్లా రాంబాబు, కొణతాలపల్లి సుజిత్ దార కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజును పరామర్శించిన ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):**



ఇటీవల కాలుకి గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజును ఎస్.బి. ఐ .టి., ఆర్జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయం జరిగిన తీరు ను అడిగి తెలుసు కున్నారు. గాయం నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎస్బి.ఎస్. ఐ.వాక చంద్ర శేఖర్ రావు,రంగా నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పలు గోదాముల పరిశీలన

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** కరీంనగర్, కామారెడ్డి, సిద్దిపేట లోని పలు గోదాములను రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,యండి కోర్రా లక్ష్మి సందర్శించారు. గోదాముల్లో ఉన్న నిల్వలను వారు పరిశీలించారు.గోదాముల సామర్థ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోదాముల సందర్శనకు వచ్చిన నాగేశ్వరరావు కి హమాలీలు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.త్రాగునీటి సౌకర్యం కల్పించాలని హమాలీలు కోరగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు.తొలిసారిగా గోడౌన్ కి వచ్చిన చైర్మన్ కి గోదాము ఇంచార్జి తో పాటు సిబ్బంది శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం నాగేశ్వరరావు గోదాము ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.







# కేజీబీవీలో రిటైర్ అయిన వారికి ఐదు లక్షల చెల్లించాలి



**- కేజీబీవీ యుఆర్ఎస్ స్కూల్ వర్కర్స్ కు బేసిక్ పే ఫిక్స్ చేయాలి..**

**- ఐఎఫ్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్ పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు బేసిక్ పే నిర్ణయించి అమలు చేయాలని, జీతాలు పెంపుదల చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్ గెలుపునిచ్చారు బుధవారం నాడు కామేపల్లి మండలం లింగాలలో గల కేజీబీవీ లో నాన్ టీచింగ్ వర్కర్స్ జనరల్ బాడీ జరిగింది. ఆయన పాల్గొంటూ ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని పనికి తగ్గ ప్రతిఫలం లేదని చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదని ఆయన అన్నారు. బాలిక విద్యాభివృద్ధికి దోహదపడే కేజీబీవీ లో పనిచేసే సిబ్బందికి కనీస వేతనాలు మెరుగైన పని పరిస్థితులు లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వమే మహిళా ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించుకోవడం ఎంతో దుర్మార్గమన్నారు. ఇది లింగ వివక్షకు రూపమేనని ఆయన విమర్శించారు రిటైర్మెంట్ అయిన వారి జీవితాలకి ఎలాంటి భద్రతా భరోసు లేకుండా పోవడం వివక్ష కొనసాగించడమే అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కేజీబీవీ సిబ్బంది పట్ల తీవ్ర నిర్లక్ష్యం కొనసాగిస్తున్నారని ఇది సరైనది కాదని వారన్నారు కేజీబీవీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి తులసి అనిత మమత లక్ష్మి సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్య విధానమే అంతిమ లక్ష్యం..

**- నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలి..**
**- రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ..**
**- ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం..**
**- విద్యార్థులు చదువుతోపాటు సమాజాన్ని చదవాలి..**
**- ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు రావి..**






**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం : జాతీయ నూతన విద్యా విధానానికి విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ అన్నారు. బుధవారం నగరంలోని కాకతీయ యూనివర్సిటీ అనుబంధ పీజీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశించి శివరామకృష్ణ మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్,
కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు.

ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు.

పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తొత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ జిల్లా నాయకులు రాకేష్ సునీల్ రోహిత్ నరేష్ గోపి సాయి వెంకటేష్ రమ్య కల్పనా పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగు పంపిణీ..




**ఖమ్మం/ వైరా ఆగస్టు 28**

**(అక్షరంన్యూస్):**

రోడ్డు ప్రక్కన ఎటువంటి నీడ లేకున్నా జీవనోపాధి నిమిత్తం చెప్పులు కుట్టుకుంటూ జీవిస్తున్న నిరుపేద కు లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఎండ నుండి కాపాడే గొడుగును జీఎస్టీ కోఆర్డినేటర్ యు.శ్యాంబాబు సహకారంతో అందించడం అభినందనీయమని జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద లయన్స్ గొడుగును ఆయన పాల్గొని అందజేస్తూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, పులి కృష్ణార్జునరావు ,వనమా చిన్ని, చౌడవరపు బద్రి నారాయణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన








**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 28 (అక్షరంన్యూస్) ఖమ్మం / పాలేరు :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష ఫైనాన్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మమతా రోడ్ లోని కాకతీయ పాఠశాలలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి లో జరిగిన ఆధారపు రమేష్ కుమారుని వివాహానికి, గోళ్ళపాడు గ్రామంలో జరిగిన వారి లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. కూసుమంచి మండలంలో జరిగిన కాంపాటి కోటయ్య కుమారుని వివాహ నిశ్చితార్థానికి, పోలంపల్లి ఉప్పలయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. చేగొమ్మలో కొండపర్తి సురేష్ పెదనాన్న దశదిన కర్మలో పాల్గొన్నారు.

